విద్యా రంగానికి తీవ్ర నిరాశ : ఎస్‌ఎఫ్‌ఐ

ముథోల్, జూలై 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర నిరాశ కలిగించిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడపాలి పరమేష్ ఆరోపించారు. శనివారం ముథోల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా నడుస్తోందని ఆరోపించారు. స్కాలర్‌షిప్స్, మెస్ బిల్లుల గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఈ బడ్జెట్ ఏ మాత్రం నిధులు సరిపోవన్నారు. ఇప్పటికైనా విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



పరిశ్రమల ప్రగతి.. మారేనా?

- జిల్లాలో పుష్కలమైన వనరులున్నా.. కలగానే పరిశ్రమల ఏర్పాటు
- అనుమతి రాక నిలిచిపోయిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ
- పొల్యూషన్ బోర్డు అడ్డంకులు!!
- అనుమతులు ఇచ్చినా.. అభ్యంతరాలతో ఆగిపోయిన ఇథనాల్ ఫ్యాక్టరీ
- ఎలాంటి వ్యర్థాలు బయటకు రావంటున్న ప్రాజెక్టు అధికారి
- నిరుద్యోగులకు ఉపాధి కరువవుతున్న ఉపాధి అవకాశాలు
- ఇటు పాలకులు.. అటు అధికారులు పట్టించుకుంటేనే ఫలితమంటున్న నిరుద్యోగులు, స్థానికులు

నిర్మల్, జూలై 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పుష్కలమైన సహజ వనరులు ఉన్నప్పటికీ.. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటు పెద్ద సమస్యగా మారింది. ఓ వైపు పర్యావరణ అనుమతులు రాకపోవడం, అనుమతులు వచ్చిన రాజకీయ కారణాలతో పరిశ్రమల ఏర్పాటుకు అవరోధాలు ఏర్పడుతున్నాయంటున్నారు. ప్రభు త్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు అలాగే ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామ ని చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదని అంటున్నారు. ముఖ్యంగా సోన్ మండలంలోని పాక్‌పట్ల వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ఆయిల్‌పామ్ పరిశ్రమకు పొల్యూషన్ బోర్డు అనుమతినివ్వక పోవడం తో ఇప్పటి వరకు ఆ పరిశ్రమ నిర్మాణ పనులు మొదలుకాలేదు. ఈ పరిశ్రమ కోసం 40 ఎకరాల స్థలాన్ని సేకరించడమే కాకుండా రూ. 400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఓ ప్రైవేటు సంస్థ ముందుకు వచ్చినప్పటికీ.. అనుమతుల కారణం గా ఈ పరిశ్రమ ఏర్పాటు ముందుకు సాగడం లేదు. దీంతో పాటు దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామ శివారులో నిర్మించతలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ కూడా సంక్షోభంలో చిక్కుకుంది. ఏడాదిన్నర క్రితం రెండు రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరులో ఈ పరిశ్రమ ఏర్పాటు వ్యవహారం నిలిచిపోవడానికి కారణమైందంటున్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ఇప్పటికే స్థల సేకరణతో పాటు అన్ని రకాల అనుమతులు జారీ అయినప్పటికి స్థానికుల అభ్యంతరాలతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. దీని వెనక ఇతర కారణాలు ఉన్నాయన్న విమర్శలు సైతం లేకపోలేదు. ఈ ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుతో కాలుష్యం పెరిగి పంటలకు నష్టం జరుగుతుందంటూ రైతులకు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ ఫ్యాక్టరీ నుంచి వెలువడే పొగ, వ్యర్థ పదార్థాలతో భూగర్భ జలం అలాగే ఈ ప్రాంతమంతా కాలుష్యమవుతుందంటూ రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఓ దశలో నిర్మాణ స్థలంలో ఏర్పాటు చేసిన షెడ్లపై దాడి చేసి ఓ కారును సైతం దగ్ధం చేశారు. దీని కారణంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడమే కాకుండా పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అయితే యాజమాన్యం మాత్రం పరిశ్రమ ఏర్పాటుతో ఎలాంటి నష్టం లేదని, ఈ పరిశ్రమ జీరో లిక్విడ్ డిచార్జ్ పద్ధతిలో వ్యర్థ పదార్థాల నిర్వహణను పకడ్బందీగా చేపడుతోందంటూ పరిశ్రమ యాజమాన్యం రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తోంది. ఇటీవల పరిశ్రమ యాజమాన్యం రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించేందు కు, అలాగే పరిశ్రమ ఏర్పాటుతో చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించేం దు కోసం పెద్దఎత్తున ప్రచారం చేపట్టింది. దీని కోసం కర పత్రాలను పంపిణీ చేస్తూ అవగాహన పెంపొందించే ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముఖ్యంగా రైతులు, యువకులు, మేధావులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కాలుష్య నియంత్రణ మండలి సూచించిన సూచనలు సైతం ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. అయితే అటు ఆయిల్‌పామ్.. ఇటు ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటైనట్లయితే స్థానిక నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు దక్కేవని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో నీటి సౌకర్యం అలాగే భూగర్భ వనరులు, మెరుగైన రవాణా సౌకర్యం ఉన్నప్పటికీ.. పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడం ఇక్కడి నిరుద్యోగ యువతకు శాపంగా పరిగణమిస్తోంద ని అంటున్నారు. ఇప్పటికైనా పరిశ్రమల ఏర్పాటుపై ప్రజల్లో నెలకొన్న అపోహల ను తొలగించేందుకు పకడ్బందీ కార్యాచరణ మొదలుకావాలని పలువురు సూచిస్తున్నారు.

ప్రయోజనాలపై ప్రచారం

కాగా, ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు సంబంధిత యాజమాన్యం తనవంతు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముఖ్యంగా రైతులకు ఈ పరిశ్రమ ఏర్పాటుతో చేకూరే ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తోంది. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమవుతాయని, పంటలు దెబ్బతింటాయన్న ప్రచారంలో వాస్తవం లేదంటూ యాజమాన్యం వెల్లడిస్తోంది. పరిశ్రమ ద్వారా ఎలాంటి దుర్వాసన రాదని పేర్కొంటోంది. ఈ పరిశ్రమ అడ్వాన్స్ టెక్నాలజీతో నిర్మిస్తున్న కారణంగా.. ఒక్క నీటిచుక్క కూడా ఈ పరిశ్రమ నుంచి బయటకు రాదని అలాగే భూమిలో ఇంకిపోదని పేర్కొంటోంది. కాగా, ఈ పరిశ్రమకు ఫ్యాక్టరీ లోపల, బయట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ప్రత్యేకంగా సెన్సార్‌లు బిగిస్తార ని, వీటి ద్వారా పరిశ్రమ నుంచి ఎలాంటి కాలుష్యం వెలువడిన అక్కడి అధికారులకు తెలిసిపోతుందని చెబుతోంది. పరిశ్రమ చుట్టూ పక్కల దాదాపు 11 ఎకరాల్లో చెట్లు పెంచనున్నట్లు తెలుపుతోంది. గాలి, వాతావరణం కాలుష్య జరగదని పేర్కొంటోంది. ఈ పరిశ్రమ జీరో లిక్విడ్ డిచార్జ్ పద్ధతిలో కొనసాగుతోందని, దీంతో ఎలాంటి వ్యర్థాలు బయటకు రావని, వాటన్నింటిని ఇతర ప్రయోజనాల కోసం పరిశ్రమలోనే వినియోగిస్తామంటూ సంబంధిత యాజమాన్యం స్పష్టం చేస్తోంది అలాగే ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 1,100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందంటూ కూడా స్పష్టం చేస్తోంది. ప్రజలంతా పరిశ్రమ ఏర్పాటుకు సహకరించాలని యాజమాన్యం కోరుతోంది. ఈ ఫ్యాక్టరీ ద్వారా తయారయ్యే ఇథనాల్‌తో వాహనాలకు ఇంధనం అందించే అవకాశం ఉందని పేర్కొంటోంది. ఇక్కడి రైతులు పండించే వరి, జొన్న, మొక్కజొన్న, సోయా పంటలన్నీ ఇథనాల్ తయారీలో ఉపయోగిస్తామని, దీంతో ఇక్కడి రైతులు పండించిన పంటలకు సరైన మార్కెట్‌తో పాటు అధిక ధర లభిస్తుందని యాజమాన్యం వివరిస్తోంది.

రైతుల నుంచి అభ్యంతరాలు

ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుతో తమ పంటలకు నష్టం జరుగుతుందని రైతులు మొదట్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అలాగే పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని ఆందోళనలు కూడా చేశారు. పరిశ్రమ యాజమాన్యం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ కూడా రైతులు ఆరోపించారు. వీరికి అప్పటి కొంత మంది రాజకీయ నేతలు వంత పాడడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది. పరిశ్రమ యాజమాన్యం ఫ్యాక్టరీ ఏర్పాటుతో ఎలాంటి నష్టం జరగదని రైతులకే ప్రయోజనాలు కలుగుతాయంటూ ఎంతగా చెప్పినప్పటికి ప్రయోజనం కలగలేదు. అయితే క్రమక్రమంగా ఈ పరిశ్రమ ఏర్పాటుతో సమకూరే ప్రయోజనాలతో పాటు ఎలాంటి నష్టం జరగదన్న అంశాలపై విసృత ప్రచారం మొదలవ్వడంతో తిరిగి ఈ పరిశ్రమ ఏర్పాటుకు ఊతమిస్తోందని అంటున్నారు. పరిశ్రమ ఏర్పాటుతో ప్రయోజనాలపై కూడా స్థానికులు ఆలోచించాలంటూ యాజమాన్యం చేస్తున్న ప్రచారం ప్రభావం చూపే అవకాశాలున్నాయంటున్నారు.

ఇథనాల్ పరిశ్రమ వల్ల ఎలాంటి నష్టం లేదు

: ఉమేష్, ప్రాజెక్టు అధికారి, నిర్మల్



దిలావర్‌పూర్ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు జరగదు. ఇది పూర్తిగా జీరో పొల్యూషన్ పరిశ్రమ. ఈ పరిశ్రమ వల్ల భూగర్భ జలాలు ఇంకి పోతాయని, చుట్టు పక్కల పంటలు దెబ్బతింటాయని కొంతమంది చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. ఇలాంటి పుకార్లను ప్రజలు, ముఖ్యంగా రైతులు నమ్మవద్దు. పరిశ్రమ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు, స్థానికులకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. తెలంగాణలో ఇప్పటికే ఏడు ఇథనాల్ పరిశ్రమలున్నాయి. మరో 17 పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారు.

సంక్షిప్త సమాచారం



రికార్డులను పరిశీలిస్తున్న గ్రామీణ సీఐ శ్రీనివాస్

పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

నర్సాపూర్(జి), జూలై 27: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శనివారం గ్రామీణ సీఐ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేసుల వివరాలు వాటి పురోగతిపై ఎస్సై మునిగెల హన్మాండ్లును అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. ఇందులో సిబ్బంది రవీందర్‌రెడ్డి, మహేందర్, సంతోషి, శ్రీనివాస్, శాహీద్‌లు పాల్గొన్నారు.

ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి పాటుపడాలి : డీఎం ప్రతిమారెడ్డి

నిర్మల్ కల్చరల్, జూలై 27: ఆర్టీసీ ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి పాటుపడి నిర్మల్ డిపోను నెంబర్‌గా నిలపాలని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి కోరారు. డిపో ఆవరణలో ఆమె ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్రైవర్లు, కండక్టర్లు సంస్థ ఆదాయం పెంచేందుకు మరింత కృషి చేయాలన్నారు. ఆదాయం సమకూర్చిన కండక్టర్లు, డీజిల్ ఆదా చేసిన డ్రైవర్లతో పాటు మెకానిక్‌లు ప్రశంస పత్రాలను అందుకున్నారు. కళాజాతా ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, ఏఈ నవీన్ కుమార్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందిని అభినందించిన సీఎండీ

నిర్మల్ కల్చరల్, జూలై 27: భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో నిర్మల్ జిల్లాలో విద్యుత్ సంస్థ అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలను సీఎండీ వరుణ్‌రెడ్డి శనివారం అభినందించారని సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సమస్యలున్న ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సిబ్బంది సేవలందించడం గొప్ప విషయమని అన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి స్పందించాలని సూచించారు. జిల్లాలో అంతరాయం కలుగకుండా, ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపడుతున్నామని ఎస్‌ఈ వివరించారు. ప్రమాదకరంగా ఉన్న వాటిని నెట్వర్క్‌లో గుర్తించి సరి చేస్తున్నామని తెలిపారు.

టీజీవీపీ గోడప్రతుల ఆవిష్కరణ

నిర్మల్ కల్చరల్, జూలై 27: తెలంగాణ విద్యార్థి పరిషత్ 12వ ఆవిర్భావ దినోత్సవ గోడప్రతులను శనివారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే. ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ట్రస్మా అధ్యక్షుడు చంద్ర గౌడ్ మాట్లాడుతూ.. టీజీవీపీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా ఫీజు రీయింబర్స్ మెంట్, హాస్టళ్లలో మౌలిక సౌకర్యాల కోసం నిరంతర పోరాటం చేస్తామని ప్రవీణ్ కుమార్ అన్నారు. జాదవ్ మిథున్, గణేష్, విష్ణుకాంత్, అతిక్, తది తరులు పాల్గొన్నారు.



కుభీర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో



లక్ష్మణచాందలో స్థానికులకు సూచనలు చేస్తున్న ఎంపీడీవో రాథోడ్ రాధ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎల్‌పీవో సుదర్శన్
- కుభీర్‌లో పారిశుధ్య పనుల పరిశీలన
- లక్ష్మణచాందలో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన ఎంపీడీవో రాధ

కుభీర్, జూలై 27: వానాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీవో సుదర్శన్‌పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని చొండి గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంచి నీటి వనరుల వద్ద మురికి నీరు చేరకుండా బ్లీచింగ్ చేయాలని సూచించారు. గ్రామస్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎల్ పీవో ఎండీపీడీవో మోహన్‌సింగ్ శాలువ పూలమాలతో సత్కరించారు. ఈయన వెంట ఎంపడీవో మోహన్ సింగ్, పంచాయతీ సెక్రటరీ రాజేశ్, తదితరులున్నారు.

● పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

లక్ష్మణచాంద: పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రాథోడ్ రాధ శనివారం హెచ్చరించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం పారిశుధ్యంపై క్షేత్రస్థాయిలో తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. పారిశుధ్యంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాల సీజన్‌లో వివిధ రకాల వ్యాధుల బారిన పడకూడదంటే పారిశుధ్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. పారిశుధ్య పరిరక్షణ కోసం గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి విక్రమ్ రాజ్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ఎడతెరిపి లేని వర్షం.. పత్తి పంటకు నష్టం

● ఆందోళనలో ఆయా గ్రామాల పత్తి రైతులు



● మాడెగాంలో పత్తి పంటలో నిలిచిన వర్షనీరు

దిలావర్‌పూర్, జూలై 27: అతివృష్టి అయినా అనావృష్టి అయినా అన్నదాతకే నష్టం. ఆరుగాలం కష్టపడిన గ్యారంటీ లేని ఫలితం. భగవంతుడి మీద భారం వేదయం తప్ప ఏమి చేయలేని దుస్థితి. ఎన్నో ఆశలతో ఖరీఫ్‌కు శ్రీకారం చుట్టిన రైతులకు ఎడతెరిపి లేని వర్షం నీళ్లు చల్లింది. మండలంలో రైతులు మొక్కజొన్న, పత్తి, పసుపు, వరిని సాగు చేస్తారు. ఇందులో ప్రధానంగా పత్తి, వరిని పండిస్తారు. అంతేకాకుండా జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షం రైతుల పాలిట శాపమవుతోంది. ప్రధానంగా ముసురు వర్షం పత్తి పంటను దెబ్బతీస్తోందంటున్నారు.

● గుట్టమీది గ్రామాలకు పత్తి పంటే ఆధారం

మండలంలోని గుట్టమీది గ్రామాలైన మాడెగాం, కదిలి, కుస్లీ గ్రామాలున్నాయి. ఈ గ్రామాల రైతులు వర్షాధారంగానే పంటలను సాగు చేస్తారు. పత్తి పంటే వీరికి ఆధారం. అయితే నల్ల రేగడి నేలలు కావడంతో ముసురు వర్షానికి పంట చేలు నీరు పడుతున్నాయి. దీంతో పత్తి ఎదుగుదల ఆగిపోయింది. అంతేకాకుండా పత్తి మొక్కల ఆకులు ఎర్రబడుతున్నాయి. చీడపీడలు దాడి చేస్తున్నాయి. అదేవిధంగా ఆకు ముడత లాంటి తెగులు ఎగబాకుతున్నాయి. పంటల చేలలో కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి పంటను నష్టం చేసే ప్రమాదం ఉందంటున్నారవు. వర్షం కొంచెం ఆగిపోతే మందులను పిచికారి చేసేందుకు అవకాశం దొరుకుతుంది. ఆ అవకాశం కూడా ఇవ్వకుండా ముసురు వర్షం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. గత ఏడాది కూడా వర్షాల కారణంగా దిగుబడి కోల్పోయి నష్టపోయిన రైతులకు ఈ ఏడాది అదే పరిస్థితి పునరావృతం అవుతుందేమోనన్న బెంగ పట్టుకుంది. అదే జరిగితే కోలుకోలేని దెబ్బ తగులుతుందన్న భయం రైతులను వెంటాడుతోంది.



లింబా(కే)లో రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

బురదమయమైన రోడ్లతో ఇబ్బందులు

● రోడ్డుపై నాట్లు వేసి గ్రామస్థుల నిరసన

కుంటాల, జూలై, 27: మండలంలోని లింబా(కే) గ్రామంలో ప్రధాన రహదారి ప్రతియేటా వర్షాకాలంలో బురదమయంగా మారి నడవడానికి ఇబ్బందికరంగా మారుతోందని, ఈ విషయాన్ని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని గ్రామానికి చెందిన పలువురు యువకులు పేర్కొన్నారు. గత వారం రోజుల నుంచి వర్షం కురుస్తుండడంతో మరోమారు రహదారి పూర్తిగా బురదమయం అవడంతో నడవలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. గ్రామంలోని ప్రజలు ఇంటి నుంచి బయలకు వెళ్లి రావడానికి ఇదే ప్రధాన రహదారి అని తెలిపారు. దీంతో శనివారం గ్రామానికి చెందిన పలువురు యువకులు, గ్రామస్థులు రహదారిపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఏళ్ల తరబడి సమస్యను పట్టించుకోకపోవడంతోనే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

ఆహార భద్రత అధికారుల తనిఖీలు

నిర్మల్ కల్చరల్, జూలై 27: జిల్లా కేంద్రంలోని పలు హోటళ్లు, బేకరీలు, కిరాణా దుకాణాలను ఆహార భద్రత అధికారి బి. వాసు రామ్ శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 6 కేసులు నమోదు చేశారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ 85 వేల జరిమానాను విధించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ.. వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. నాణ్యమైన ఆహార పదార్థాలు విక్రయించాలన్నారు. లేనట్లయితే చట్టరీత్యా చర్యలుంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

గల్ఫ్ కార్మికులకు ఎన్‌ఆర్‌ఐ పాలసీ ఇవ్వాలి

సారంగాపూర్, జూలై 27: గల్ఫ్ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌ఆర్‌ఐ పాలసీని ఇవ్వాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలో గల వంజర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ గత నాలుగు రోజుల క్రితం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మణ్ మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో గల్ఫ్ కార్మికులందరూ అంత్యక్రియలకు హాజరై ప్లకార్డులు వేసుకొని నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు.

ఘనంగా సాహు మహరాజ్ జయంతి

నిర్మల్ కల్చరల్, జూలై 27: రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహూ మహరాజ్ జయంతి వేడుకలను శనివారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి న్యాయవాది జగన్మోహన్ సాహూ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో ఎస్‌కే.లక్ష్మీ, సఫియాన్, సలీం, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి

నిర్మల్ కల్చరల్, జూలై 27: మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే కలాం 9వ వర్ధంతి వేడుకను శనివారం క లాం ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు ఘనంగా నిర్వహించారు. డవ్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా శాస్త్ర సాంకేతిక రంగ నిపుణుడిగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ అజహరుద్దీన్, సభ్యులు ఎండీ అన్వర్, మసూద్, అబ్దుల్ అజీమ్, జావేద్, షైక్ ఖలీల్, అంజద్, కరీముల్లా, రసియుద్దీన్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, జూలై, 27: మండల కేంద్రం కుంటాల స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో శనివారం మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరుగాంచిన ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తుది శ్వాస వరకు విద్యార్థుల అభివృద్ధి కొరకే ఎన్నో ప్రసంగాలు చేసి భారతదేశ ఔన్నత్యం కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని డైరెక్టర్ ప్రవీన్ కుమార్ అన్నారు. శాస్త్రవేత్తగా, ప్రదానమంత్రిగా శాస్త్రీయ సలహాదారునిగా, రాష్ట్రపతిగా కలాం సాంకేతిక పాత్ర అద్భుతంగా పోషించారని ప్రిన్సిపల్ సంతోష కుమార్ అన్నారు.



కుంటాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



బాధితులకు సరుకుల పంపిణీ

ఉట్నూర్, జూలై 27 : మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వేణునగర్‌లో సోఫాబైతుల్ మాల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు, తాడిపత్రిలు పంపిణీ చేశారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ఇండ్లలోకి పైకప్పుల నుంచి నీళ్లు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజలను గుర్తించి వారికి కావాల్సిన నిత్యవసర సరుకులతో పాటు తాడిపత్రిలను పంపిణీ చేశారు.

పశువైద్యాధికారిని సన్మానించిన నాయకులు

మామడ, జూలై 27 : మండలంలోని గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ ఓంప్రకాష్‌ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరిరావు సన్మానించారు. మండలంలో మీ సేవలు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయని ఆయన అన్నారు. శనివారం డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు మామడ మండల పర్యటనలో భాగంగా మామడ మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా వెంగ్వాపేట్ నుంచి బదిలీపై వచ్చిన పశువైద్యాధికారి మహేష్‌ను శాలువాతో సన్మానించారు. మామడ పశువైద్య ఆసుపత్రి నుండి వెంగ్వాపేట్‌కు బదిలీపై వెళ్లిన డాక్టర్ ఓంప్రకాష్ మామడ మండలంలో వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారులు రాకేష్, హరీష్, ఉద్యోగులున్నారు.

'ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి'

భైంసా, జూలై 27: వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలని నిజామాబాద్ హోప్ హస్పిటల్ కార్డియాలజీ డా. సాయిరాం సూచించారు. శనివారం భైంసా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గుండె సంబంధిత వ్యాధుల ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. రోజు వ్యాయమం, నడక తప్పనిసరిగా చేయాలన్నారు. వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా 2డీ- ఈకో, ఈసీజీ, రక్త పరీక్షలు చేపట్టారు. పట్టణంలోని శ్రీసాయి మెటర్నిటీ హస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డా.నిహల్ నందు రోగులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. ఇందులో లయన్స్ క్లబ్ భైంసా అధ్యక్షులు డా.ముత్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ బచ్చువార్, కోశాధికారి జి.శంకర్, ప్రతినిధులు సోలంకే శేషరావ్ పాటిల్, మోహన్‌రావ్ పాటిల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. వందకు పైగా మంది ఉచిత వైద్య శిభిరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు.







MUKTA RAMAKRISHNA ABIDS	PRASADS LARGE SCREEN NTR GARDENS	MOVIEMAX AMR MALL SECUNDERABAD
AMB CINEMAS GACHIBOWLI	AAA CINEMAS AMEERPET	PLATINUM MOVIE TIME GACHIBOWLI

PVR - INOX CINEMAS :- INORBIT MALL CYBERABAD | SUJANA FORUM PRESTIGE MALL, KPBH | ICON HYDERABAD NEXT GALLERIA, MADHAPUR | PLAY HOUSE HYDERABAD NEXT GALLERIA, PANJAGUTTA | NEXT GALLERIA ERRAMANZIL | MUSARAMBAGH | CENTRAL MALL, PANJAGUTTA | RK MALL, BANJARA HILLS | ATRIUM MALL, GACHIBOWLI | PRESTON MALL, GACHIBOWLI | PRISM MALL | S2 CINEMAS MALLAPUR | GVK ONE MALL, BANJARA HILLS | MAHESHWARI PARMESHWARI MALL | GSM MALL, MIYAPUR | SATTA NECKLACE MALL, KAVADIGUDA | ASHOKA, KUKATPALLY

MIRAJ CINEMAS :- SHALINI SIVANI, DSKN | BALANAGAR | CHANDA NAGAR | MIYAPUR | MALJKAGIRI

CINEPOLIS :- LULU MALL, KUKATPALLY | MANTRA MALL, ATTAPUR | CCPL, MALKAJGIRI | SUDHA, SHALIBANDA | DSL, UPPAL

ASIAN CINEMAS :- CINESQUARE MULTIPLEX - UPPAL | SHIVA GANGA | CINE PLANET - KOMPALI | RADHIKA - KAPRA | M CUBE MALL MULTIPLEX - ATTAPUR | SHA - CHINTAL HMT | MUKTA A2 MJR CINEMAS | A2 SENSATIONS | CINEPRIDE SHASHIKALA MOOSAPET | ASR SWAPNA - KATHADAN | VAISHNAVI - R.C.PURAM | CINE TOWN - KARMANGHAT

MOVIE TIME AMEERPET	MOVIE TIMES SKY MALL SANATHNAGAR	JPRASAD MULTIPLEX MADANIGUDA
GRP MALL & MULTIPLEX KUKATPALLY	APASARA CINEMAS NALLAGANDLA	VENKATRAMANA KACHIGUDA
TARAKARAMA THEATRE KACHIGUDA	DEVI 70MM RTC.X.ROAD	BVK VIJAYALAKSHIMI L B NAGAR
TIVOLI CINE HOME SECUNDERABAD	SAI RAM THEATRE MALKAJGIRI	SHANTHI RTC CROSS ROAD
BHRAMARAMBA KUKATPALLI	RAJADHANI 70MM DILSHUKNAGAR	RAJADHANI DELUXE DILSHUKNAGAR
SRI RAMANA 35MM AMBEERPET	MAHALAXMI THEATRE KOTHAPET	BHUJANGA THEATRE JEEDIMATLA

FARNAZ













లో లెవల్ వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలి


వంతెనలను పరిశీలిస్తున్న తహసీల్దార్

తలమడుగు, జూలై 27: కురుస్తున్న భారీ వర్షాలతో లో లెవల్ వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల సమీపంలో గల లోలెవల్ వంతెనలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, వాగులు, వంకల వద్ద మండల వాసులు అప్రమ త్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్న ందున వాగులు దాటుతున్న సమ యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా చెరువుల్లో వర్షపు నీరు చేరి పొర్లు మత్తడి వద్ద.. నీరు బయటకు వెళ్లే అవకాశం ఉందని, ఆ చుట్టూ ప్రాంతాల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా లో లెవల్ వంతెనల వద్ద వాహనదారులు, ప్రయాణీకులు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా అతి పురాతనమైన ఇండ్లలో నివసించే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. భారీ వర్షాలతో ఎలాంటి ప్రమాదం సంభవించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు.రెవెన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల వివరాలు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటి ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారం రోజులుగా కురుస్తున్న వర్షం


వర్షంలో ఎడ్లబండిపై గొడుగు పట్టుకుని పొలంకు వెళుతున్న కూలీలు

తాంసి, జూలై 27: గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అసలు సూర్యోదయమే లేకుండా పోయింది. దీంతో పొలం పనులన్నీ నిలిచిపోతున్నాయి. ఈ వర్షానికి కలుపు మొక్కల తీవ్రత పెరుగుతుండటంతో రైతులు, రైతు కూలీలు వర్షంలో సైతం కలుపు మొక్కలు తొలగించేందు కోసం వెళుతున్నారు. శనివారం తెల్లవారు జాము నుంచి తాంసి మండలంలోని ఆయా గ్రామాలలో భారీ వర్షం కురిసింది. మొత్తం మీద ఈ వర్షం ఇంకెన్ని రోజులు ఉంటుందో తెలి యదు. కాని పంటలపై చీడపీడల బెడద మాత్రం తీవ్రమైందని రైతులు అంటున్నారు.

వాగులు, వంతెనల పరిశీలన


నర్సాపూర్ వాగు వద్ద ప్రజలతో మాట్లాడుతున్న ఎస్సై మనోహర్

ఉట్నూర్, జూలై 27: జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు ఉట్నూర్ మండలంలోని వాగులు, వంతెనలను శనివారం ఉట్నూర్ ఎస్సై మనోహర్ పరిశీలించారు. ఉట్నూర్ పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్ తమ డీఆర్ఎఫ్ బృందంతో కలిసి మండలంలోని భీముగూడ, అడ్డగూడ, నర్సాపూర్ జే గ్రామాలను సందర్శించి వర్షం కురిసిన వంతెనలు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, వర్షం పడుతున్నప్పుడు సెల్‌ఫోన్‌లు ఉపయోగించడం, దెబ్బతిన్న ఇళ్లు మొదలైన వాటి గురించి గ్రామస్థులతో సంభాషించి తగు సూచనలు చేశారు. నర్సాపూర్ గ్రామస్థులు వాగు దాటడానికి వాగుకి ఇరువైపుల తాడుని ఏర్పాటు చేసి వరదలు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

వరకట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

● ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి


అనసూయ(ఫైల్)

ఇంద్రవెల్లి, జూలై 27: వరకట్న వేధింపులను భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలోని బజార్‌గల్లీలో జరిగింది. ఎస్సై దుబ్బక సునీల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ధన్నోరా (బి) గ్రామానికి చెందిన అనుసుయ(24)కు గత 6 సంవత్సరాల క్రితం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జతురే శివాజీతో ఐదు తులాల బంగారంతో పాటు ఇంటి సామగ్రి ఇచ్చి పెళ్లి చేశారు. అయితే మళ్లీ అదనపు కట్నంగా ఇంక రూ.20 వేలు తీసుకురావాలని అనుసూయకు గత కొంత కాలం నుంచి భర్తతో పాటు అత్త,మామలు మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు అద నపు కట్నం కోసం భర్త, అత్త, మామల వేధింపులకు తాళలేక క్షణికావేశంతో ఈ నెల 23న ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగింది. స్పృహ కోల్పోయి పడి ఉన్న అనుసూయను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని శ్రీ క్రిష్ణ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి విషమించి శనివారం తెల్లవారు జామున చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రిని సందర్శించి వివాహిత ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృత్యురాలు తండ్రి సంపతే గోపినాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు. వర కట్నం వేధింపులకు గురి చేసిన భర్త జతురే శివాజీతో పాటు అత్త, మామలు జతురే అంగద్, దైవబాయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెలంగాణ కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి : కాంగ్రెస్

బోథ్, జూలై 27: తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంభిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించడంలో పక్షపాతం వహించిందని శనివారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్‌కు వర్తించిన విభజన చట్టం హామీ తెలంగాణకు వర్తించదని అని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, మూసి నది అభివృద్ధి, మెట్రో రైల్ విస్తరణ వంటి అభివృద్ధి పనులకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం కేంద్ర ప్రభుత్వ పక్షపాత ధోరణి కాదని ఆ పార్టీ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రాస్, ఉమేష్, బోభన్న, అబూద్ మహమ్మద్, రహీముద్దీన్, షేక్ షాకీర్, అసిఫ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


మండల సమస్యలు పరిష్కరించాలి

సిరికొండ, జులై 27: మండలంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం సిరికొండ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలన్నారు. మండల కేంద్రం నుంచి ఆదివాసీ గ్రామాలకు రోడ్డు, రవాణ సౌకర్యం కల్పించాలని, ఆదివాసుల సౌకర్యార్థం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటుచేయాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మిం చాలని, మండలంలో రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డును తక్షణమే నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీని యర్ నాయకులు గోర్బండ్ బాలాజీ, పెందూర్ అమృత్‌రావ్, మాటే రామ్, బుస్సేవాడ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన సహకార భవనాలు

● లక్షల వ్యయం వృథా ● అరకొర వసతులతో అద్దె భవనాల్లో నిర్వాహణ ● ఇబ్బందుల్లో అధికారులు


దేగాంలో శిథిలావస్థకు చేరుకున్న సహకార సంఘం భవనం



అద్దెభవనంలో కొనసాగుతున్న మిర్జాపూర్ సహకార సంఘం

భైంసా, జూలై 27: లక్షలు వెచ్చించి సహకార భవనాలు నిర్మించారు అధికారుల నిర్వహణ అవలంభించిన అలసత్వ విధా నాలకు పాలకవర్గాల బాధ్యతారాహిత్య చర్యలు తోడవ్వడం మూలంగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సహకార సంఘ కార్యాలయాలు నిరుపయోగంగా మారాయి. ఏళ్ల తరబడి వాటిని వినియోగించుకోక పోవడం మూలంగా ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకుని పనికిరాకుండా పోయే స్థితికి చేరుకు న్నాయి. భైంసా డివిజన్ పరిధిలోని మాలేగాం, సుంక్లి, దేగాం, కల్లూర్, జౌళ గ్రామాల్లో రూ. 8లక్షలను వెచ్చించి సహకార సంఘ భవనాలను నిర్మించారు. ఒక్కో భవనంలో సహకార సంఘ చైర్మన్, నిర్వాహణ అధికారులకు ఒక్కో గదిని, సమావేశపు మందిరాన్ని, ఎరువులు తదితర వాటిని నిల్వగా ఉంచేందుకు గోడౌన్‌లను కలిపి కార్యాలయాలను నిర్మించారు. ప్రారంభంలో వీటి నిర్వాహణ సజావుగా సాగింది. అయితే తదనంతర కాలంలో చోటు చేసుకున్న మార్పుల మూలంగా వీటి వినియోగాన్ని అధికారులు విస్మరించారు. మండల, పట్టణ కేంద్రాల్లో అద్దె గదులను తీసుకుని సహకార సంఘ కార్యాలయ నిర్వాహణ ప్రక్రియలను నిర్వహించేందుకు మక్కువ చూపారు. దీనికి తోడు ప్రభుత్వం ఒక్కో మండలంలో రెండు నుండి నాలుగు వరకు గల సహకార సంఘాలను కుదించి మండలానికి ఒక సంఘానికి మాత్రమే పరిమితం చేసింది. అంతేకాకుండా నియమ, నిబంధనలకు అనుకూలంగా ఎన్నికలు నిర్వహించక పోవడం, ఇన్‌చార్జీలు బా ధ్యతగా వ్యవహరించక పోవడం లాంటి కారణాల మూలంగా లక్షలాది రూపా యలు వెచ్చించిన సహకార సంఘం కార్యాలయ భవనాలు నిరుపయోగంగా మారాయి.ఏళ్ల తరబడి వాటిని వినియోగించక పోవడం మూలంగా ప్రస్తుతం భవనాల పరిస్థితి శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామాల్లో గల సంఘ భవనాలను కొద్ది మంది ఆక్రమించుకుని అందులో తమ సరుకులను ఉంచుకుంటు ండగా గ్రామానికి బయట గల భవనాలు దు స్థితిలో ఉన్నాయి. కుంటాల మండలంలోని కల్లూర్ సహకార సంఘ భవనం పగుళ్లు తేలి పతనావస్థకు చేరుకుంది. సుంక్లి సహకార సంఘ భవనంలో నిరూపయోగంగా ఉంటుండటంతో యాచకులు అందులో తిష్టవేశారు. దేగాం సహకార సంఘ భవనం పూర్తిస్థాయిలో దెబ్బతిని ఎందుకు పనికిరాకుండా పోయింది. మాలేగాం భవనం పలువురు రైతులు తమ పనిముట్లు పెట్టుకోవడానికి, పశువులను కట్టివేయడానికి వినియోగిస్తు న్నారు.ప్రస్తుతం సహకార సంఘ కార్యకలా పాలు అరకొర వసతులతో ఉన్న అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. భైంసా సబ్ డివిజన్ పరిధిలోని బిద్రెల్లి సహకార సంఘం మండల కేంద్రమైన ముథోల్‌లోని సొంత భవనంలో, కుభీర్ సహకార భవనం సొంత భవనాల్లో కొనసాగుతుండగా మిగితా వన్నీ అద్దెభవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇందులో వసతుల లేమితో పా టు సౌకర్యాలు కరువవ్వడంతో ఇటు నిర్వాహణ అధికారులు అటు సభ్యులు పాట్లు పడుతున్నారు. అధికార గణం శిథిలావస్థకు చేరుకున్న సహకార సంఘ భవనాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపడితే ప్రయోజ నకరంగా ఉంటుందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలి


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్

నిర్మల్ అర్బన్, జూలై 27: రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు సంవత్సరాల నుంచి రూ.7,200 కోట్ల వసూళ్ల చేయలేదు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కోర్సులు పూర్తిచే సి, ప్రవేశ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించే సమయం వస్తోంది. విద్యార్థులు ఒక కళాశాల నుండి మరొక కోర్సులోకి వెళ్లాలంటే సర్టిఫికేట్ వారి స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ రాలేదని తమ దగ్గర పెట్టుకుని వేధింపులు చేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని, విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిసాథాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఫీజులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. గత అనేక సంవత్సరాల నుంచి పేద విద్యార్థులు ప్రధానంగా అణగారిన వర్గాల విద్యార్థులు ప్రభుత్వం నుండి ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రభుత్వం అయినా ఫీజులు అన్ని బకాయిలు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. అధికారులు, ప్రభుత్వం కూడా ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవడం లేదని, రాష్ట్రంలో బకాయిలు ఉన్న ఫీజులను తక్షణమే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తూ భవిష్యత్‌లో ఫీజుల కోసం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, దిగంబర్, మౌనిక, ప్రవళిక, ప్రశాంతి, శ్రావ్య, హేమ, శైలజ, నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి


మాట్లాడుతున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

ఆదిలాబాద్ అర్బన్, జూలై 27: బీసీల రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సాధన యాత్రలో భాగంగా శనివారం పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బీసీలకు జరుగుతున్న అన్యాయం, కులగణన అవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీలను అన్యాయం, మోసం చేయడానికి యత్నిస్తే ఊరుకోమని అన్నారు. 136 కులాలనున్న బీసీల సంఖ్య తేల్చకుండా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించొద్దన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు సమగ్రకులగణన చేపట్టి బీసీల లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు.అధిక జనాభా ఉన్న బీసీ కనీసం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీ కావద్ద అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన చేపడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ 8 నెలలు అవుతున్న ఇప్పటి వరకు దాని ఊసేలేదన్నారు.ఎన్నో ఉద్యమాలు, పోరాట యోధులకు ఆదిలాబాద్ జిల్లా నిలయమని ఇక్కడి నుంచే సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్, ఆదిలాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాలదత్తు,కలాల శ్రీనివాస్,ఆశమ్మ,నర్సాగౌడ్,అజయ్,గణేష్,సత్యనారాయణ పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ


సోనాలలోని బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

బజార్‌హత్నూర్, జూలై 27: మండలకేంద్రంలోని ఎస్వీ పాఠశాల, కురుక్షేత్ర పాఠశాల, సరస్వతి శిశుమందిర్ పాఠశాలల్లో బోనాల పండుగను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. చిన్నారులు సాంద్రాయ దుస్తులతో బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేశారు. బాలురు పోతరాజుల వేషాలతో అలరించారు. తెలంగాణ సాంస్కృతిక, సంప్రదాయలతో కూడిన విద్యను చిన్నప్పటి నుండే వారికి నేర్పిస్తున్నామని ఎస్వి పాఠశాల ప్రిన్సిపల్ అన్నారు. ప్రతి పండుగను పాఠశాలలో ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తామని, పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు చాటి చెపుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ హెచ్‌ఎంలు ఒర్ని వెంకటరమణ, కురుక్షేత్ర ప్రిన్సిపాల్ సబ్బిడీ నవీన్‌కుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తానూర్: మండలంలోని హెప్పెల్లి గ్రామంలో గల ఆర్యభట్ట పాఠశాలలో శనివారం బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులో బోనాలతో అమ్మవారిని నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రస్సిపాల్ హన్మండ్లు, కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులున్నారు.

కుంటాల: వర్షాకాలంలో మొదటి పండుగగా వచ్చే ఆషాడ మాసంబోనాల పండుగ ఎంతో పవిత్రమైందని కళాశాల ప్రిన్సిపల్‌లు సాయిలు, శ్రీనివాస్‌లు అన్నారు.శనివారం మండలంలోని కల్లూర్ వాసవి విద్యా సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆషాడ మాసం బోనాలు, వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రం అంతటా ఘనంగా జరుపుకునే ఆషాడమాసం బోనాల పండుగ ఎంతో ప్రసిద్ధి గాంచిందని,ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభంలో గ్రామాల్లోని దేవతలకు ఈ బోనాలు నిర్వహించడం సంప్రదాయగా వస్తుందని పేర్కొన్నారు. వాసవి విద్యాసంస్థలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించగా చాలా మంది విద్యార్థులు బోనాలను ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. పోతరాజుల నృత్యాలతో నిర్వహి ంచిన ఇట్టి ఊరేగింపులో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్, విద్యార్థులు ఉన్నారు.

భోథ్:మండలంలోని విజ్ఞాన్ పాఠశాలతో పాటు సోనాల గ్రామంలో ఉన్న వివేకానంద పాఠశాలలో శనివారం బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన పాఠశాలలో ఉపాధ్యా యులు, విద్యార్థులకు బోనాలపండుగ ప్రత్యేకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయాపాఠశాలల హెచ్‌ఎంలు,డైరెక్టర్, విద్యార్థులు, ఉన్నారు.

నిర్మల్: పట్టనంలో గల ఆదర్శనగర్ విశిష్ట ఇంపెల్స్ ఈ టెక్నో స్కూల్‌లో శనివారం ఆషాఢ బోనాలు నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి, పోతరాజుల వేషధారణలో విన్యాసాలు ప్రదర్శించారు. తెలంగాణ సాంప్రదాయ రీతిలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాఠశాల చైర్మన్ జి. శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ మాధవి, డైరెక్టర్ దేవిదాస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


దిలావర్‌పూర్: బోనాల పండుగను పురస్కరించుకొని సిర్గాపూర్‌లోని ఫ్లేర్ ఉన్నత పాఠశాలలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మన సాంస్కృతి, సాంప్రదాయాలు చాలా విశిష్టమైనవని పాఠశాల కరస్పాండెంట్ కేవీ నరసింహారెడ్డి అన్నారు.మనసంస్కృతిలోని పండుగల వైభవాన్ని తెలిపే పండుగ బోనాల పండుగని అన్నారు. మన కట్టు బొట్టులో సాంస్కృతిక విలువలు, పండుగల్లో ఆధ్యాత్మిక పరిమళాలు, పిలుపుల్లో బంధుత్వాలు, అనుబంధాలు, జాతరలో సామూహిక సంబరాలు ప్రత్యేక మైనవన్నారు. తెలంగాణ ఆడపడుచు బోనం ఎత్తితే దుర్గమ్మ పరవశిస్తు ందని కేవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన బోనాల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఇన్‌చార్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్‌లో గల విద్యార్థుల బోనాల నృత్యాలు శనివారం అలరించాయి. స్థానిక అక్షర పాఠశాలలో నిర్వహించిన బోనాల ఉత్సవంలో బాలబాలికలు వేసిన పోతరాజుల వేషధారణ పలువరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, కోశాధికారి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని అక్షర, రబింద్ర, తదితర పాఠశాలల్లో శనివారం ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండగను నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు బోనాల పండగ విశిష్టత గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రం కుభీర్‌లోని చాణక్య సంస్కృతి పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పి. సతీష్, ప్రిన్సిపాల్ నరేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

బడ్జెట్‌లో ప్రజాపాలనకే పెద్దపీట



మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్‌రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, జూలై 27: రాష్ట్రంలో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని తెలంగాణ కిసాన్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నడు లేని విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో 25శాతం వ్యవసాయానికి నిధులు కేటాయి ంచడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్దిని తెలియజేస్తుందన్నారు.బడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయం పై తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతులను ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. దేశంలోనే 2లక్షల వరకు రైతు రుణ మాఫీ చేస్తున్న ఘనత కేవలం రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధి విధానాలతో రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక పరమైన అనేక ఇబ్బందులు ఎదురయ్యా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి పెట్టిందని తెలిపారు.ఈ సందర్భంగా సీఎం,ఉప ముఖ్యమం త్రిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామోదర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నారు.

మావల:బడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయంపై తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిరూపించుకుందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కురుస్తున్న భారీ వర్షం

● పూర్తిగా నిండిన మత్తడి వాగు ప్రాజెక్టు


పూర్తిగా నిండిన మత్తడి వాగు ప్రాజెక్టు దృశ్యం

తాంసి, జూలై 27: గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మత్తడి వాగు ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం 277.50 మీటర్లు కాగా శనివారం సాయంత్రానికి 277.30 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 590 క్యూసెకుల నీరు వచ్చి చేరుతోంది. అప్రమత్తంగా ఉన్న అధికారులు ప్రాజెక్టు నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. ఇక వాగులు, వంకలు సైతం పొంగిపొర్లుతున్నాయి. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించ డంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుతం పంటలకు కావా ల్సిన వర్షం కురిసిందని మళ్లీ కురిస్తే కనుక పంటలకు నష్టం వాటి ల్లుతుందని రైతులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని వాగు సైతం ఆలయ మెట్ల మీదికి చేరుకుంది. పంట పొలాల్లో సైతం భారీగా వరద నీరు నిలిచింది.

ఆరోగ్యానికి మొలకెత్తిన విత్తనాలు ఎంతో మేలు

తాంసి, జూలై 27: ప్రస్తుతం రోజురోజుకు అనేక వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో మొలకెత్తిన విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆరోగ్య శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఫణిందర్ అన్నారు. శని వారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం మొలకెత్తిన విత్తనాలు తీసుకున్నట్లయితే ఆరోగ్య సమస్యలు తలెత్త కుండా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా పెసరి, శనగ, మినుము, బబ్బెర, పలు రకాల విత్తనాలను నానబెట్టి తెల్లవారి మొలకెత్తిన తరువాత తీసుకోవాలన్నారు. టీ,కాఫీ, ఇతర పానీయాలను సేవించకుండా పడిగడుపున వీటిని తిన్నట్లయితే ఆరోగ్యం బాగుంటుందని ఈ విషయాన్ని ప్రతీఒక్కరు గమనించి ఈ చర్యలు పాటించాలని కోరారు.

అంటు వ్యాధులపై కళాజాతా

ఉట్నూర్, జూలై 27: మండలంలోని శంభుగూడలో వర్షాకాలంలో వ్యాధుల గురించి కళాజాతా బృందం ప్రదర్శన ఇచ్చింది. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాతా బృందం శంభుగూడ చేరుకొని వర్షాలు పడుతున్నందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని అంటు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ పాటల రూపంలో ప్రజలను చైతన్యవంతులను చేశారు.సంపూర్ణ పారిశుధ్యం,విద్య,ఆవశ్యకత, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథి ఆదిలాబాద్ బృందం గిరిజనులను చైతన్య పరిచింది. ఈ సందర్భంగా మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పంద్రజైవంత్‌రావ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇంటి పరిసరాలను ప్రతీ ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన వేడి నీరు తాగాలని, వ్యాధులు వచ్చిన వెంటనే ఆసుపత్రులకు చేరుకోవాలని, ఇండ్ల వద్ద వైద్యం అందుకోవద్దని, మూఢనమ్మకాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ చక్కటి రవి, కళాకారులు రాథోడ్‌శంకర్, గేడం ఆశీష్, కుమ్రంనగేష్, ఆత్రం గోవింద్‌రావ్, గుంజాల రమేష్, గట్టు వెంకట్రావ్, మేస్రం మురళి, రాజు, రాజలింగులు పాల్గొన్నారు.

కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను
అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు

ఆదిలాబాద్ అర్బన్, జూలై 27: కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు అన్నారు. పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ఏఐటీయూసీ రెండు రోజులశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా నాయకులతో కలిసి సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం యాదవ సంఘం భవనంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై అనుబంధ కార్మిక సంఘాల నాయకులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు మాట్లాడుతూ పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. మూడవ సారి కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. వీటి గురించి సంఘాల బాధ్యతలకు తెలియజేసేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రదేవేందర్,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంటాల రాములు, చంద్రకళ, ఆశన్న, కేశవ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబీకుల పేర్లతో ఒక మొక్కను నాటండి

బోథ్,జూలై 27:ప్రతీ ఒక్కరు తమ కుటుంబీకుల జ్ఞాపకార్థం మొక్కలను నాటాలని పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ప్రకృతి దినోత్సవం సందర్భంగా సరస్వతి శిశు మందిర్ నాగ భూషణం మెమోరియల్ హైస్కూల్ జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఆర్‌టివి ప్రసాద్, రాజేందర్ గౌడ్, కిషోర్ కుమార్‌లతో పాటు ఆయా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


మంత్రి పదవి అడగడం సిగ్గుచేటు : ఏఎస్‌పీ

ఉట్నూర్, జూలై 27: తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలు అక్రమంగా గిరిజన రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తాము డిమాండ్ చేస్తుంటే మరోవైపు రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడాలకు మంత్రి పదవి కావాలని కోరడం సిగ్గుచేటని ఆదివాసీ సంక్షేమ పరిషత్‌జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మాకి రామారావు అన్నారు.శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2003లో వేలల్లో ఉన్న లంబాడా జనాభా ప్రస్తుతం రూ.40లక్షలకు ఎలా పెరిగిందో లం బాడా జేఏసీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.1070 నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వేలల్లో లంబాడా కుటుంబాలు విచ్చలవిడిగా వలసలు వచ్చి ఆదివాసుల రేషన్ మీద సంస్కృతి మీద భూముల మీద దేవుళ్ల మీద దాడులు చేస్తున్నారని జేసీ నాయకులు గమనించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పువచ్చే వరకు 1970 సంవత్సరం నుంచి నివసిస్తున్న లంబాడాలు ఏజెన్సీ ప్రాంతం నుంచి ఖాళీ చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కుమ్రజైతు, నార్నూర్ మండల అధ్యక్షుడు పూసంఇస్రు, జిల్లా నాయకులు అర్క ఉమేష్‌లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.8 । కనిష్ఠం 24.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు

5
ఆదివారం 28 జూలై 2024





● రిమ్స్‌లో ఓపీ వద్ద బారులు తీరిన జ్వర బాధితులు

● రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వర బాధితులు

విజృంభిస్తున్న.. డెంగ్యూ



- జిల్లాలో రోజురోజుకూ పెరిగిపోతున్న దోమకాటు వ్యాధులు
- ప్రధానంగా డెంగ్యూ, విష జ్వరాలతో బాధపడుతున్న రోగులు
- ఇప్పటి వరకు మొత్తం 28 డెంగ్యూ పాజిటివ్ కేసుల నమోదు
- ఏజెన్సీలోని మారుమూల గిరిజన గ్రామాల్లోనే అధికం
- డ్రై డే కార్య క్రమంపై మరింత దృష్టి సారిస్తేనే సత్ఫలితాలు
- కట్టడి చర్యలు చేపడుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

ఆదిలాబాద్, జూలై 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలతో దోమకాటు వ్యాధులు పెరిగిపోతున్నాయి. ప్రధానంగా డెంగ్యూ, విష జ్వరాలు విజృంభించడంతో జ్వర బాధితుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. చలిజ్వరంతో వణికి పోతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రస్తుతం ఎటుచూసినా ఆసుపత్రుల్లో జ్వర బాధితులే ఎక్కువగా కనిపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 910 మంది జ్వర బాధితుల రక్త నమునాలను సేకరించి పరీక్షలు నిర్వహించగా.. ఇందులో 28 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. జూలై మాసంలోనే అత్యధికంగా 13 పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. కానీ అనాధికారికంగా మరింత ఎక్కువగానే ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎడిస్ దోమకాటుకు గురైన బాధితులు డెంగ్యూ జ్వరంతో అనారోగ్యం బారీన పడుతున్నారు. డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో రిమ్స్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరి చికిత్స తీసుకుంటున్నారు. వైద్యం ఆలస్యమైతే ప్లెట్‌లెట్స్ పడిపోవడంతో ప్రమాదకర పరిస్థితుల్లో పడిపోతున్నారు. ప్రభుత్వ వైద్యంపై భరోసా లేని వారంతా మహారాష్ట్రలోని యవత్‌మాల్, చంద్రాపూర్ జిల్లాలతో పాటు హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లాంటి ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. ముఖ్యం గా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు డెంగ్యూ వ్యాధి బారీన పడి సతమతమవుతున్నారు. ప్రతియేటా వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో డెంగ్యూ వ్యాధి విజృంభిస్తున్నా.. పూర్తిస్థాయిలో కట్టడి చర్యలు చేపట్టడం లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

నామమాత్రంగానే డ్రై డే!!

దోమల నియంత్రణకు ప్రతీ శుక్ర, మంగళవారాల్లో డ్రై డేలుగా నిర్వహిస్తున్నారు. కానీ ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదంటున్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నిల్వ ఉంచిన నీటిని డ్రై చేస్తూ ఎడిస్ దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అధికారులు నామమాత్రంగానే డ్రై డే నిర్వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అప్రమత్తంగా ఉన్నామని వైద్య ఆరోగ్య శాఖాధికారులు చెబుతున్నా.. జిల్లాలో డెంగ్యూ కేసులు పెరిగిపోవడంపై ఆందోళన రేపుతోంది. ఏచిన్నపాటి జ్వరం వచ్చినా.. డెంగ్యూ జ్వరమనే అనుమానంతో బాధితులు ఆసుపత్రులకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. దోమల నియంత్రణపై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టకపోవడంతో దోమ కాటు వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. పట్టణ, గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్, ఫాగింగ్ స్ప్రేను నిరంతరంగా చేపట్టక పోవడంతోనే దోమల ఉధృతి పెరిగిపోతోందని చెబుతున్నారు. ఎన్ని కట్టడి చర్యలు తీసుకున్నా.. ప్రజల్లో డెంగ్యూ నివారణపై అవగాహన కల్పిస్తేనే సత్ఫలితాలు వస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు.



● గ్రామాల్లో డ్రై డేను నిర్వహిస్తున్న వైద్యాధికారులు

ఏజెన్సీలోనే ఎక్కువ కేసులు

ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాల్లోనే ఎక్కువగా డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. సీజన్ ప్రారంభమై రెండు మాసాలు గడిచిపోతున్నా.. ఇప్పటి వరకు గిరిజన గ్రామాల్లో దోమతెరలను అధికారులు పంపిణీ చేయలేదని చెబుతున్నారు. దీంతో దోమకాటు వ్యాధుల ఉధృతి మరింత ఎక్కువగా మారిందంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఇప్పటి వరకు 17 పాజిటివ్ కేసులు నమోదు కాగా, రూరల్ ఆరోగ్య కేంద్రాలలో ఒక్క పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మాత్రం 8 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఎక్కువగా అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7 పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతియేటా అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే ఎక్కువగా కేసులు నమోదవుతున్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. ఏజెన్సీ గ్రామాల్లో ఫివర్ సర్వేను చేపట్టి జ్వర బాధితులను గుర్తించాలని పలువురు కోరుతున్నారు.

తీవ్రమైన జ్వరంతో అస్వస్థత

వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులతో పాటు దోమకాటు వ్యాధులు ఎక్కువగా పెరిగిపోతున్నాయి. డెంగ్యూ జ్వరం వ్యాధి బారీన పడిన బాధితులు తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధిగ్రస్థులకు 9రకాల లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. అయితే ఎడిస్ దోమకాటుకు గురైన వెంటనే జ్వరం రావడంతో పాటు ఒళ్లు నొప్పులు, తలనొప్పి, కీళ్ల నొప్పులు తీవ్రంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, చర్మంపై దద్దుర్లు రావడం, రక్తస్రావం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రత్యేకమైన వైద్యం అందుబాటులో లేదని చెబుతున్నారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన జ్వర బాధితులు వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకుని వైద్యాన్ని తీసుకోవాలంటూ సూచిస్తున్నారు.

ఎప్పటికప్పుడు కట్టడి చర్యలు తీసుకుంటున్నాం

: డా.నరేందర్‌రాథోడ్, డీఎంహెచ్‌వో, ఆదిలాబాద్



డెంగ్యూ వ్యాధి నివారణకు అవసరమైన అన్ని కట్టడి చర్యలను ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాం. ఇప్పటి వరకు జిల్లాలో 28 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కానీ ఎలాంటి మరణాలు సంభవించ లేదు. ప్రతీ ఆరోగ్య కేంద్రంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి జ్వర బాధితులను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నాం. అలాగే జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాం. ఏజెన్సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి. ఏజెన్సీలో ప్రతీ నాలుగు సంవత్సరాలకోసారి దోమతెరలను అందిస్తున్నాం. గత రెండేళ్ల క్రితమే 70వేల దోమతెరలను పంపిణీ చేయడం జరిగింది. గతంతో పోల్చుకుంటే ఈ యేడు తక్కువగానే పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను మండల ప్రజలు రోగులు సద్వినియోగం చేసుకోవాలని జైనథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నైనత అన్నారు. శనివారం మండలంలోని అడ గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించి 48 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. దీంతో పాటు గర్భిణులకు వివిధ పరీక్షలను చేశారు. డెంగ్యూ, మలేరియా ఇతర జ్వరాలతో ఉన్న వారికి రక్త పరీక్షలను చేశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అంగన్‌వాడీ రికార్డులను పరీక్షించారు. ఇందులో హెల్త్ సూపర్‌వైజర్ లీల, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు.



అడ గ్రామంలో రోగులను పరిశీలిస్తున్న జైనథ్ పీహెచ్‌సీ వైద్యురాలు

సంక్షిప్త సమాచారం



ఇచ్చోడ బస్టాండ్‌లో స్థానిక సిబ్బందికి సూచిస్తున్న డీఎల్‌పీవో ఫణిందర్

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ఇచ్చోడ, జూలై, 27: సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో పారిశుధ్య చర్యలు పకడ్బంధీగా నిర్వహించి పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని డీఎల్‌పీఓ ఫణిందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో పర్యటించి పంచాయితీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటి ఆవరణలో, రహదారుల వెంబడి నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. పారిశుధ్య, పనులలో భాగంగా ఆయా కాలనీల్లో బ్లీచింగ్, పిచికారి ఫాగింగ్ పనులను పరిశీలించారు. ఇందులో ఎంపీవో సాయిప్రసాద్, పంచాయతీ ఈవో సూర్య ప్రకాష్, బిల్‌కలెక్టర్ రాజేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

తాంసి, జూలై 27: ప్రస్తుతం వర్షాకాలమైనందున ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ఈ విషయంలో సంబంధిత కార్యదర్శులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జామిడి, బండల నాగపూర్, పొన్నారి గ్రామాలలో ఆయన పారిశుధ్యంపై పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల కార్యదర్శులు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్న కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, రోడ్లపై చెత్తా చెదారం, పెంటకుప్పలు, ఉండకుండా చూడాలని సూచించారు. విధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా : ఎస్‌ఈ

ఆదిలాబాద్, జూలై 27(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్‌ఈ జేఆర్‌చౌహాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులకు ఎక్కడ అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో సంస్థ సీఎండీ కర్నాటివరుణ్‌రెడ్డి అధికారుల పని తీరును అభినందించడం జరిగిందన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నా.. సిబ్బంది తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ సర్కిల్ పరిధిలో జూన్, జూలై నెలల్లో 239 వంగిన స్థంబాలను సరిచేయడం జరిగిందని, 12 తుప్పుపట్టిన స్థంబాలు, 39 లూజుగా ఉన్న స్థంభాలు, 1850 మీటర్ల లైన్లు, 34 స్టే వైర్లు మార్చడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అధికారులకు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.

వాగులు, వంకలు దాటి.. వైద్యం అందించి!

● ఎడతెరిపి లేని వర్షాలతో మారుమూల ప్రాంతాలకు రాకపోకలు బంద్ ● కాలినడకన వెళ్లి గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది

ఆదిలాబాద్ రూరల్, జూలై 27: జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు ఉధృతంగా ప్రవహించి కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. దీంతో వైద్యులు, సిబ్బంది వాగులు దాటి వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం తిప్పి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. తిప్ప గ్రామానికి వైద్య సిబ్బంది గుట్టల మధ్యలో నుంచి కాలినడకన వెళ్లి, గ్రామ సమీపంలోని వాగు దాటి చేరుకొని వైద్య పరీక్షలు నిర్వహించారు. అశోధ బొప్పపూర్, పూనగూడ గ్రామాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. అలాగే సిబ్బంది సిహెచ్ లలిత, వి.మమత అడ్డగుట్ట గ్రామానికి ఐదు కిలోమీటర్లు బురదలో నడుచుకుంటూ వెళ్లారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు. ఇందులో వైద్య సిబ్బంది నారాయణ రాథోడ్, శైలజ పవర్, సతవతి ఉన్నారు.









1,2,3) అడ్డగుట్ట గ్రామానికి వాగు దాటి.. బురదలో నడుచుకుంటూ.. ఎడ్లబండిపై వెళ్తున్న వైద్య సిబ్బంది
4) గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

● సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేక ఇక్కట్లు

సిరికొండ: నూతన మండలంగా ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా.. మారుమూల గిరిజన గ్రామాలకు నేటికి సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో ఆదివాసీలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. వానాకాలం నేపథ్యంలో మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెంది ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు. దీంతో వైద్యసిబ్బంది మండలంలోని పలు గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. పిట్టబొంగరం, నర్సపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య సిబ్బంది గిరిజన గ్రామాలకు వెళ్ళి వైద్యం అందించేందుకు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్తూ, వాగులు, వంకలు దాటుతూ నానా అవస్థలు పడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని గోపాల్‌పూర్, కోసుపటేల్‌గూడాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. మండలంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అయినా పిట్టబొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది వాగులు, వంకలు దాటుతూ కన్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి చేరుకుని వైద్యశిబిరం ఏర్పాటుచేసి 56 మందికి వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని గ్రామస్తులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు. అలాగే నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యసిబ్బంది కోసుపటేల్‌గూడలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్ నాయక్, డాక్టర్ పూజిత, వైద్యసిబ్బంది జలంధర్, గంగమ్మ, దివ్య, సూర్యకళ, విజయ్‌కుమార్, విజయసుందరి, మహేష్, హెచ్ గంగారాం, ఏఎన్‌ఎంలు జరుబాయి, సుశీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలినడకన గోపాల్‌పూర్ గ్రామానికి వెళ్తున్న వైద్యసిబ్బంది



వాగుదాటుతున్న పిట్టబొంగరం పీహెచ్సీ వైద్య సిబ్బంది



గోకుల్‌నగర్‌లో గిరిజనులకు వైద్య సేవలు అందిస్తూ..

ఇందిరమ్మ కాలనీలో పారిశుధ్య పనులు

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఆదిలాబాద్ రూరల్, జూలై 27: ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలపై 'ఇందిరమ్మ కాలనీలో.. ఇబ్బందులెన్నో..!!' అనే శీర్షికన శనివారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. దీనిలో భాగంగా కాలనీలో రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న చెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు. మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. రెండు, మూడు రోజుల్లోగా బురదమయమైన అంతర్గత రోడ్లపై మొరం వేయిస్తామన్నారు. అలాగే స్ట్రీట్ లైట్స్ వచ్చేలా చూస్తామని కాలనీలో అన్ని సమస్యలను త్వరిగతిన పరిష్కారమయ్యేలా చూస్తామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ పేర్కొన్నారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



మురికి కాలువలో ఉన్న చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

స్పందించారు.. రోడ్డును బాగు చేశారు

● ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ చొరవతో

ఇచ్చోడలో బాగుపడిన అంతర్ రాష్ట్ర రహదారి

ఇచ్చోడ, జూలై, 27: ఇచ్చోడ మండలంలోని అడేగామ(కె) గ్రామం మీదుగా వెళ్లే అంతర్ రాష్ట్ర రహదారిపై నీరెళ్లే దారిలేక రోడ్లపై మడుగులుగా మారిన రహదారిపై ఈనెల 24న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కదిలారు. ఇటీవల గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రహదారి పరిస్థితిని పరిశీలించి సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో మాట్లాడి రోడ్డుకు మరమ్మతులు చేయాలని విన్నవించారు. దీంతో శనివారం అధికారులు రోడ్డును బాగుచేయించి రాకపోకలకు అంతరాయం కలగకుండా మొరం వేయించి నీటిమడుగులు లేకుండా చేశారు.



ఇచ్చోడలో గుంతలను పూడ్చివేసి చదును చేస్తున్న ట్రాక్టర్